RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

రిపోర్టర్లు కావలెను

MSG మన సాక్షి గొంతుక

మన సాక్షి గొంతుక పేపర్ & ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

మన సాక్షి గొంతుక

CONTACT 7095686969 9676333440

తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :06 శుక్రవారం 06 జూన్ 2025

# ఆర్‌సీబీ ప్రతినిధుల్ని అరెస్ట్ చేయండి




మన సాక్షి గొంతుక డెస్క్ చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట దుర్ఘటనపై కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కన్నెర్రజేసింది. ఏకంగా 11 మంది మృత్యువాత పడిన ఈ విషాద ఘటనను తీవ్రంగా పరిగణించిన సీఎం సిద్ధరామయ్య దుర్ఘటనకు బాధ్యులైన వారిలో ఎవరినీ విడిచిపెట్టొద్దని రాష్ట్ర డీజీపీని ఆదేశించారు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ప్రతినిధుల్ని వెంటనే అరెస్టు చేయాలని, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ, కర్ణాటక క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) ఉన్నతాధికారుల్ని సైతం అదుపులోకి తీసుకోవాలని ఆ రాష్ట్ర సీఎం ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన బెంగళూరు నగర్ పోలీస్ కమిషనర్ దయానంద్ సహా ఐదుగురు అధికారుల్ని సస్పెండ్ చేస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వం వెల్లడించింది. జ్యుడీషియల్ విచారణ కోసం హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ మైకేల్ డికున్హా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసింది. కేసు దర్యాప్తును సీఐడీకి బదిలీ చేస్తున్నట్లు ప్రకటించింది. 18 ఏళ్ల తర్వాత ఐపీఎల్‌లో తొలిసారి టైటిల్ గెలవడంతో బుధవారం బెంగళూరులో విజయోత్సవ సంబరాలు విషాదంగా ముగిశాయి. చిన్నస్వామి స్టేడియం ప్రేక్షకుల సామర్థ్యానికి పదిరెట్లకు మించి పోటెత్తిన అభిమాన సందోహాన్ని పోలీసులునియంత్రించలేకపోవడంతో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనకు ప్రధాన కారణమైన ఆర్‌సీబీ ఫ్రాంచైజీ యాజమాన్యం, కేఎస్‌సీఏ, డీఎన్ఏపై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ప్రధాన నిందితులు ఏ1గా ఆర్‌సీబీపై కేసులు మోపారు. ఏ2గా డీఎన్ఏ, ఏ3గా కేఎస్‌సీఏపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని బెంగళూరు పోలీసులు తెలిపారు.

# అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణే..



మన సాక్షి గొంతుక డెస్క్ అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారు'మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు.. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలి అని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రెండు రోజులపాటు జరుగుతున్న మేధో మథన సదస్సు ముగింపు సభలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.



# అమరనాథ్ యాత్రకు భారీగా భద్రత ఏర్పాట్లు..!

మన సాక్షి గొంతుక డెస్క్ నెల జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు కొనసాగనున్న 38 రోజుల యాత్రను 581 కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో, జామర్లు, డ్రోన్లతో కాపాడనున్నారు. ఏప్రిల్ 22న పహల్గాం దాడిలో 26 మంది పర్యాటకులు మృతి చెందిన నేపథ్యంలో, ఈసారి యాత్రపై పూర్తి స్థాయి భద్రతా చర్యలు తీసుకుంటున్నారు.

# మావోయిస్టు పార్టీ అగ్రనేత సుధాకర్ మృతి

మన సాక్షి గొంతుక డెస్క్ ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో గురువారం (జూన్ 5) మారోమారు భద్రతా దళాలు ఎన్‌కౌంటర్ నిర్వహించాయి. ఈ దాడిలో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతి చెందారు. ఆయనపై రూ.40 లక్షల రివార్డు ఉంది. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంకి చెందిన సుధాకర్ అలియాస్ సింహాచలం.. 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పని చేస్తున్నారు. బీజాపూర్ జాతీయపార్కు వద్ద సీనియర్ నక్సల్ క్యాడర్లు ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.



# ఉద్యోగులకు డబుల్ ధమాకా



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. రెండు డీఏలు ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ మధ్యాహ్నం నుంచి సుదీర్ఘంగా సమావేశమైన మంత్రివర్గంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యపై చర్చించారు. ఒకటి కాదు రెండు కాదు దాదాపు ఐదు గంటల పాటు మంత్రివర్గం సమావేశం జరిగింది. అందులో ఉద్యోగుల సమస్యలు, వారి డిమాండ్లపై చాలా సమయం చర్చించారు. ఇలా చర్చించిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇవ్వాలని నిర్ణయించారు. ఒక డీఏ ఇప్పుడు ఇవ్వాలని, మరో డీఏ ఆరు నెలల తర్వాత ఇవ్వబోతున్నారు. మిగతా డిమాండ్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ అందించిన నివేదిక ఆధారంగా చర్చించారు. ఆరోగ్య భద్రత, పెండింగ్ బిల్లుల విషయంలో కార్యాచరణ త్వరలోనే ప్రకటించనున్నారు. పెండింగ్ బిల్లులకు ప్రతినెలా రూ.700 కోట్లు కేటాయిస్తామన్నారు. చాలా కాలంగా నడుస్తున్న ప్రచారనికి ప్రభుత్వం ఫుల్స్టాప్ పెట్టింది. రిటైర్ అయ్యాక పదవీకాలం పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు

# మేము చెట్లు నరకం.. పెంచుతాం



మన సాక్షి గొంతుక డెస్క్ పర్యావరణాన్ని కాపాడటంలో దేశానికే ఆదర్శంగా ఏపీని తీర్చిదిద్దుతాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తుళ్లూరు మండలం అనంతవరంలో చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడీసీఎల్ పార్కులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొక్కలు నాటారు. సభా వేదిక వద్ద పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కాలుష్య మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ప్రమాదం నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

# తప్పుడు కేసు ఆ సీఐని వదిలి పెట్టను



మన సాక్షి గొంతుక డెస్క్ వెన్నుపోటు దినం కార్యక్రమానికి వెళ్తున్న నన్ను పట్టాభిపురం సీఐ అడ్డుకున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సీఐకి మంత్రి లోకేష్ సపోర్ట్ చేశారని.. బెదిరించి, భయపెట్టాలని చూశారన్నారు. అనివార్య పరిస్థితుల్లో ఎదురుతిరగాల్సి వచ్చిందని వెల్లడించారు. తాను చేసిన రెండు ఫిర్యాదుల గురించి అడిగితే సీఐ దురుసుగా మాట్లాడారని ఆరోపించారు. "లోకేష్ బంధువని సీఐ పొగరు, తలబిరుసుతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. నాపై కేసు నమోదు చేశారు. నాపై తప్పుడు కేసు నమోదు చేశారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




## ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన కల్లూరి అనిల్ రెడ్డి....



మన సాక్షి గొంతుక

బచ్చన్నపేట మండలం డల్లాస్ లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రజతోత్సవ వేడుకల్లో పాల్గొని తెలంగాణ విచ్చేసిన ఆరోగ్యదాత, విద్యాదాత అభివృద్ధి ప్రదాత,జనగామ ఎమ్మెల్యే శ్రీ.డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి శంషాబాద్ విమానాశ్రయంలో బచ్చన్నపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలతో సత్కరించారు.వారి నాయకత్వంలో జనగామ ప్రాంతం అభివృద్ధి చెందిందని, ప్రజల ఆపదల కష్టాలు తీర్చే నాయకుడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అని కొనియాడారు. ఈ సందర్భంగా అమెరికాలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సభ విశేష స్పందన తెచ్చుకుందన్నారు. తెలంగాణ అభి వృద్ధి మార్గాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో ఇది మైలురాయిగా నిలిచిందనిపేర్కొన్నారు.



## వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే...

ఖిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 5 (మన సాక్షి గొంతుక ):వనపర్తి పట్టణం శ్రీనివాస పద్మావతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అనంత రమాదేవి చంద్రశేఖర్ రెడ్డిల కూతురు వివాహ మహోత్సవానికి హాజరైనా నూతన వధూవరులను ఆశీర్వదించారు. లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన ఖిల్లా ఘన్నపురం సల్కెలాపురం గ్రామానికి చెందిన ఆత్మకూరు వారి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే లక్ష్మీ గాయత్రి, కార్తీక్ రెడ్డి దంపతులను ఆశీర్వదించరూ.సంఘం ఫంక్షన్ హాలులో నిర్వహించిన జల్లెండ్ల తిరుపతమ్మ జల్లెండ్ల బాలయ్య కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి వారితో పాటు, మాజీ సర్పంచ్ సుధాకర్ ఆచారి,వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ నెంబర్ గంధం నాగరాజు ,రాయన్న సాగర్, విజయ్ కుమార్, మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




ఖిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 5 మన సాక్షి గొంతుక

వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బచ్చు రామకృష్ణ గారి నిశాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి వారితోపాటు,వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ నెంబర్గంధంనాగరాజు ,రాయన్న సాగర్, విజయ్ కుమార్, నవీన్ చారి మరియు ఇతరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



కిల ఘనాపూర్ మండల్ జూన్ 5( మన సాక్షి గొంతుక):



## పుట్టు చీర కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే తూ డి మెగా రెడ్డి...

కిల్ల ఘనాపూర్ మండల్ జూన్ 5( మన సాక్షి గొంతుక వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం 7వ వార్డు కు చెందిన మాజీ కౌన్సిలర్ ఎల్లస్వామి అన్న కూతురు పుట్టుచీర ఫంక్షన్ 7వ వార్డు లో జరగగా వారి ఆహ్వానం మేరకు కార్యక్రమం లోపాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్య మేఘారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెబ్బేరు పట్టణంలోని జరిగిన పంక్షన్ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకట రాములు, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సత్యనారాయణ,రమణ,యుగంధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు,రణధీర్ రెడ్డి, శివ సాయి, తాటికొండ కృష్ణతదితరులు పాల్గొన్నారు.

## తొక్కి సలాట ముమ్మాటికి భద్రతా వైపల్యమే...

కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్.



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 5 హైదరాబాద్ బెంగుళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద చోటు చేసుకున్న ప్రమాదంలో 11మంది తమ నిండు ప్రాణాలు కోల్పోవడం భద్రత వైఫల్యమే దీనికి ఆ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని జి విజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు.ఐపీఎల్ ఫైనల్ మ్యాచులో రాయల్ ఛాలెంజ్ బెంగుళూరు (ఆర్సీబీ)జట్టు విజయం సాధించిన సందర్భంగా ర్యాలీ తీస్తుండగా తొక్కిసలాట చోటు చేసుకోవడం,భద్రతా సిబ్బంది క్రికెట్ అభిమానులను అదుపు చేయలేకపోవడంతో 11మంది మృత్యువాత పడడం దురదృష్టకరమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ తొక్కిసలాటలో గాయపడిన వారికి సత్వరమే మరింత మెరుగైన వైద్య సేవలందించాల్సిన అవసరం ఉందన్నారు.మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి.. కేటీఆర్ సేన రంగరెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ సంతాపంతో పాటు ప్రగాఢ సానుభూతి తెలిపారు, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్.. జి విజయ్ కుమార్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్మన సాక్షి గొంతుక జూన్ 5 హైదరాబాద్ చౌదర్ గూడా మండల్ లాల్ పాడు గ్రామంలో ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్లో మరియు మొగిలిద్ద గ్రామంలో ఠాగూర్ ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కొందర్గు గ్రామ మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్ యాదయ్య ఆదిలక్ష్మి తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి..కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్. సి నరేష్. యస్ యాదయ్య. సి రవి తదితరులు పాల్గొన్నారు.



## ధ్వజస్తంభ పున: ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి...

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 5 (మనసాక్షి గొంతుక ): వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని బద్రీ నారాయణ శివాలయంలో ధ్వజస్తంభ పున: ప్రతిష్ట కార్యక్రమానికి గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులతో మాట్లాడి ఆలయ ప్రాశస్త్యాన్ని తెలుసుకున్నారు.కార్యక్రమంలో నరసింహ గౌడ్, శ్రీనివాసులు, సాయి చరణ్ రెడ్డి, వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మనిగిళ్ల, తిరుపతిరెడ్డి, గ్రామ పెద్దలు భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గోవుల అక్రమ రవాణాను నియంత్రించి గోవధను అరికట్టాలి హిందు వాహినీ..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 5 హైదరాబాద్ అత్రాబాద్ పోలీస్ స్టేషన్ లో హిందు వాహిని అమరేశ్వర దేవాలయ కమిటీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణ కి హిందూ వాహిని ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ ప్రాంతంలో ఎక్కువ ఆవులను ఆరోగ్యకరంగా ఉన్న ఎద్దులు దున్నలు గేదేలు దూడలను కబేలాలకు తరలిస్తూ వాటిని వధిస్తున్నారు. అత్రాబాద్ టౌన్ లో మండలంలో ఆవులను వధించడానికి కుట్రలు జరుగుతున్నాయి కావున పోలీస్ శాఖ వారు అప్రమత్తంగా ఉండి ఈ ప్రాంత అరుదైన తూర్పు పోడ జాతి ఆవులను కాపాడే విధంగా హిందువుల ఆరాధ్య దైవమైనటువంటి ఆవులను కాపాడి హిందూ మనోభావాలకు ఇబ్బంది కలగకుండా చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో శ్రీ అమరేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి నాగరాజు వివేకానంద యూత్ అధ్యక్షులు నోముల పరమేష్ గౌడ్ హిందూ వాహిని అధ్యక్షులు నోముల శంకర్ గౌడ్ మొగిలి గణేష్ నోముల అక్షిత్ గౌడ్ ఏలిజాల రాఖి ఎలిజాల రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.



## స్వేరోస్ నెట్వర్క్ నూతన జిల్లా కమిటీని రాష్ట్ర నాయకులు దేవన్న సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.

మన సాక్షి గొంతుక జిల్లా ప్రతినిధి విజయభాస్కర్05-06-2025ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కో- కన్వీనర్ నల్లబోతుల కర్ణాకర్ హాజరయ్యారు.అధ్యక్షులు అంజిజిల్లా అధ్యక్షులు:బండారి సునంద్ జనరల్ సెక్రెటరీ: గోపాల్ రెడ్డిఉపాధ్యక్షులు: 1. రఫీ 2. సురేష్ 3. రమణయ్ 4. బీసన్న అధికార ప్రతినిధి: వేమన్న కోశాధికారి: మధు జాయింట్ సెక్రెటరీస్:1. కృష్ణారెడి 2. ఆనంద రాజ్ఆర్గనైజింగ్ సెక్రెటరీ: 1. విజయ్ 2. అశోక్కార్యవర్గ సభ్యులు: 1.సుధాకర్ ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ జిల్లా అధ్యక్షులు బండారి సునంద మాట్లాడుతూ నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి రాష్ట్ర కమిటీకి మరియు మరీ ప్రత్యేకంగా మా సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా నేను స్వేరోస్ ను ఈ జిల్లాలో ముందుకు తీసుకెళ్లి ప్రతి మండలాలలో మరియు గ్రామాలలో అంబేద్కర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ స్వేరోస్ యొక్క ముఖ్య నినాదాలను అనగా అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం మరియు ఆత్మగౌరవం అనే ఈ నినాదాలను ముందుకు తీసుకెళ్లి నేను స్వేరోస్ బలపరుస్తానని నేను ఈ విధంగా తెలియజేస్తా ఉన్నానని బండారి సునంద్ గారు అన్నారు. అదేవిధంగా ఈ జోగులాంబ గద్వాల జిల్లాలలో చదువుకు దూరంగా ఉన్న ఈ జిల్లాను ఉన్నత స్థాయిలో తీసుకెళ్లే విధంగా నేను పని చేస్తా అని మాట ఇస్తున్న అని అన్నారు. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి జిల్లా కమిటీకి మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మరియు మా ఈ జిల్లా కమిటీ లో ఉన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## సువర్ణ మహేష్ వివాహ వేడుకల్లో పాల్గొన్న. ఎమ్మెల్యే తనయుడు సాయికేత్ రెడ్డి,



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ 05-06-2025జోగులాంబ గద్వాల జిల్లా గోనుపాడు గ్రామంలో సువర్ణ మహేష్ వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు సాయికేత్ రెడ్డి నూతన వివాహ జంటకు అక్షింతలు వేశారు.అలాగే. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, పోలీస్ వారి బృందం, పాస్టర్లు, గ్రామ మాజీ సర్పంచ్ మజీద్, గద్వాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మహేశ్వరమ్మ భర్త కురుమన్న లు పాల్గొన్నారు.

## పల్లవి రాము వివాహ వేడుకల్లో పాల్గొన్న. భాస్కర్ జర్నలిస్టుల బృందం,



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ 05-06-2025జోగులాంబ గద్వాల జిల్లా గోనుపాడు గ్రామంలో పల్లవి రాము వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు సాయికేత్ రెడ్డి నూతన వివాహ జంటకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు .అలాగే. ఈ కార్యక్రమంలో బాగుంట గ్రామం మాది సర్పంచ్ నవీన్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మహేశ్వరమ్మ భర్త కురుమన్న,ఎమ్మార్పీఎస్ నాయకులు, జర్నలిస్టు భాస్కర్ బృందం, గోనుపాడు గ్రామ మాజీ సర్పంచ్ మసీద్ లు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/40237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 06 జూన్ 2025

# ఘనంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక/మల్యాల చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.మల్యాల అంగడి బజార్ నుంచి, బ్లాక్ చౌరస్తా సోనియా గాంధీ గుడి వరకు , పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీతో డిజె సౌండ్ తో వెళ్లి,కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగనంద రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యము శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్ , దార మాదిరెడ్డి , వెలుమా లక్ష్మారెడ్డి , యువజన కాంగ్రెస్ మ0డల అధ్యక్షులు శనిగారపు తిరుపతి,సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగ రెడ్డి , తోట్ల చంద్రశేఖర్ , మ్యాక లక్ష్మణ్ ,అగంతపు వంశీ రవళి, కంచర్ల లక్ష్మణ చారి డైరెక్టర్లు, కనకట్ల జలంధర్, ముప్పరపు సాగర్ , కొలకని మారుతి ,స్వామి రెడ్డి, నేరెళ్ళ సతీష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, దిండు ప్రవీణ్, ఎండి ఇమామ్ , మల్లయ్య బుచ్చిరెడ్డి, శంకర్ గౌడ్, నక్కనిల్, కట్కూరి ప్రశాంత్, వీరాబతిని ప్రసాద్ , కొట్టేపల్లీ బాబు , జాఫర్ , హరినాథ్ , దూడం రామాంజనేయులు, కొండబత్తిని అనిల్, దూస వెంకన్న, బట్టు విజయ్, బివి రమణ, బండి రవి, సాయి, చైతన్య , వంశీ ,రమేష్, నరసింహా రెడ్డి, కిషన్ రెడ్డి , అలంకర్,హరీష్, ఆదిత్య ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.





# రక్త దానం చేసిన సామాజిక సేవకుడు



మన సాక్షి గొంతుక/మల్యాల బీర్పూర్ మండలం నరసింహులపల్లి గ్రామానికి చెందిన మధులత అనే గర్భిణీ స్త్రీ కి అత్యవసరంగా రక్తం అవసరం అవ్వగా మల్యాల మండలానికి చెందిన సామాజిక సేవకుడు గుండేటి రవితేజ విషయం తెలుసుకొని స్పందించి వెంటనే ఆస్పత్రికి వెళ్ళి రక్తదానం చేశారు. దీంతోపలువురు రవితేజను అభినందించారు.

# దశాబ్దాల పోరాటాల ఫలితమే జీవో 89

మరిన్ని న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలి.

ఎన్పీఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి




వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డి) దశాబ్దకాలంగా సాగించిన నిరంతర ఉద్యమాల ఫలితంగా తాజాగా ప్రభుత్వం జీవో 89ను విడుదల చేయడం హర్షనీయమని ఎన్పీఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 40 శాతం వైకల్యం కలిగినవారికి చదువుతో సంబంధం లేకుండా సహాయ పరికరాలు అందించాలని కేంద్ర %ూౖఔణ% చట్టం 2016లోనే పేర్కొనినప్పటికీ, గత ప్రభుత్వ హయాంలో అమలు కాకపోవడంతో లక్షలాది మంది వికలాంగులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు.ఎన్పీఆర్డి 2014 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగించిందని, ముఖ్యంగా 2024 డిసెంబర్ 9న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా, మే 13న వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించాయని తెలిపారు.జీవో 89తో తొమ్మిది రకాల సహాయ పరికరాలను 40 శాతం వైకల్యం ఉన్న వారికి అందించనుండటం శుభపరిణామమని చెప్పారు. అయితే ఆదాయ పరిమితి అడ్డంకిగా లేకుండా ప్రతి అర్హుడికీ పరికరాలు అందేలా జీవోలో మార్పులు చేయాలని కోరారు.అలాగే వికలాంగుల పింఛన్‌ను రూ.6,000కి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి డి.సీతక్కకు, జీవో సాధనలో ప్రధాన పాత్ర పోషించిన టీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ 05-06-2025ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఐజ మండలం తాసిల్దార్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం సంబంధించిన మెమొండము కూలీలు ఇవ్వడం జరిగిందిజి నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి టీవివియు గారు ఈ విధంగా మాట్లాడడం జరిగింది ఈ రోజున, ప్రపంచ పర్యావరణానికి హాని కలిగించే స్థానిక సంస్థలు మరియు అంతర్జాతీయ జాతీయ స్థాయిలో బిజినెస్ సంస్థలు ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ వస్తువులు వాడవలన విపరీతమైన కలుషితము ఏర్పడి జీవరాశులు మరణానికి దారితీస్తుంది అందువలన ప్లాస్టిక్ కవర్లు కార్యకలాపాలకు వ్యతిరేకంగా అనేక మంది కూలీలు తమ గళాలము ఇవ్వడం జరిగింది చెట్లు నరకరాదు చెట్లను పెంచాలి అప్పుడే స్వచ్ఛమైన ఆక్సిజన్ జీవరాశులకు అందుతుంది గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వేలు కొద్ది మొక్కలు నాటుతున్నారు కానీ మొక్కలు నెగడం లేదు ఆ మొక్కలను పర్యవేక్షణ లోపం వలన మొక్కలు చనిపోవడం పశువులు మేకలు మొక్కలను పాడు చేయడం జరుగుతుంది అందువలన ప్రభుత్వ ధనమును వృధా చేయడం జరుగుతుంది ఇలాంటిది జరగకుండా మొక్కలు నాటి మొక్కలకు రక్షణ కవచలు మరియు ఊతకారాలు వేశవ కాలములో ట్యాంకర్ తో నీళ్ళు పోయడం చేయాలి ఇలా చేయకుండా మొక్కలు పెట్టిందే గాని వీళ్ళు ఊతకార రక్షణ కవచాలు కట్టలేక పోవడం వలన వేల మొక్కలు చనిపోతాయి.వాతావరణ మార్పు ప్రజల జీవితాలను మరియు ఆరోగ్యాన్ని వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తుంది. సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, పోషకాలతో కూడిన ఆహార సరఫరా మరియు నివసించడానికి సురక్షితమైన స్థలం అన్నీ ప్రమాదంలో ఉన్నాయి మరియు ఇది ప్రపంచ ఆరోగ్యంలో దశాబ్దాల పురోగతిని దెబ్బతీస్తుంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) నివేదిక ప్రకారం, పర్యావరణ మార్పు వల్ల 2030 మరియు 2050 మధ్య మలేరియా, పోషకాహార లోపం, వేడి ఒత్తిడి మరియు విరేచనాలు వంటి వాటి వల్ల 2,50,000 కంటే ఎక్కువ మరణాలు సంభవిస్తాయని అంచనా. అదనంగా, ప్రపంచ మరణాలలో 24% పర్యావరణ సమస్యలకు సంబంధించినవని, ఆ తరువాత వంట ఇంధనాల నుండి వెలువడే ఇండోర్ పొగ వల్ల 32 లక్షల మరణాలు మరియు దుమ్ము, పొగ మొదలైన వాటికి గురికావడం వల్ల 42 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని అంచనా వేయబడింది. పర్యావరణ వ్యవస్థ యొక్క మరింత క్షీణతను అరికట్టడానికి, ప్రకృతిని కాపాడటానికి ప్రపంచ స్థాయిలో సహకార, పరివర్తన చర్య అవసరం. ప్రకృతితో దీర్ఘకాలిక స్థిరమైన సామరస్యాన్ని అందించడానికి వాయు కాలుష్యం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు ఋతు పరిశుభ్రతకు మాత్రమే పరిమితం కాకుండా వివిధ రంగాలలో అవగాహన పెంచడానికి ఒక వేదికను సృష్టించడానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవం అవకాశాన్ని ఉపయోగించుకుంటుంది.వాయు కాలుష్యం: ఇది మానవ ఆరోగ్యానికి అతిపెద్ద పర్యావరణ ముప్పుగా పరిగణించబడుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుకూలీలు జమ్మలమ్మ మంజల నరసింహులు ఏ తిప్పయ్య శివరాజు సుజాని ప్రశాంతి మంజర్ల మల్లమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది

# బీసీ యువకునికి న్యాయం చేయాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బొడ్డుపల్లి చంద్రశేఖర్





మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రంలో వెలమగూడెం గ్రామానికి చెందిన బీసీ యువకుడు చిట్టిమల్ల సర్వేష్ స్థాపించిన మినీ బ్యాంకులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పెద్ద నష్టం జరిగింది.దాదాపు మూడు లక్షల రూపాయల విలువైన కంప్యూటర్లు, ఇతర విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి.ఇది పేద కుటుంబానికి చెందిన బహుజన యువకుని జీవితాన్ని, ఆశయాలను, పునాది నుండి దెబ్బతీసిన సంఘటనగా మేము గమనిస్తున్నాం.ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. ఆదుకోలేని స్థితిలో ఉన్న ఈ యువకునికి ఆర్థిక సహాయం వెంటనే అందించాలి.మినీ బ్యాంకుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలు అందించేందుకు శ్రమిస్తున్న బీసీ యువతకు ఇది పెద్ద దెబ్బ.ఇది కేవలం వ్యక్తిగత నష్టం కాదు %-% ఇది బీసీ యువత ఎదుగుదలపై పడిన గాయము.బీసీ సమాజం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి చంద్రశేఖర్ గారు తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు.ఇది సామాన్యంగా తీసుకునే విషయం కాదు. బహుజన యువత ఆశలపై పడ్డ ఉరి ఇది. ప్రభుత్వం మానవత్వంతో స్పందించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.యువత, మేధావులు, మహిళా శక్తి అందరూ ఈ విషయంలో మౌనంగా ఉండకూడదు. న్యాయం కోసం మన గొంతు వినిపించాలిడిజిటల్ ఇండియా స్వప్నంలో బహుజన యువతను భాగు చేయాలంటే, ఈ విధమైన సందర్భాల్లో ఆర్థిక, మానవతా సహకారం ప్రభుత్వం ఇవ్వాల్సిన బాధ్యతగా మారుతుంది.బీసీ యువత ఆశయాలను నిలబెట్టే ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలిగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.తెలంగాణ బీసీ సమాజం %స్త్ర%ఈ అంశాన్ని తేలికగా తీసుకోవడం లేదు. బీసీ యువతకు ధైర్యం చెప్పేలా, న్యాయం జరిగేలా ఉద్యమానికి సిద్ధంగా ఉన్నాం ఆయనతోపాటు బుడిగపాక సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలగోని యల్లయ్య గౌడ్ గారు, వడ్లపల్లి లాలయ్య గారు ఆయనతోపాటు ఉన్నారు

# భూ సమస్యలను రెవిన్యూ సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలి....

## తొర్రూరు తహసిల్దార్ జి. శ్రీనివాస్.



మన సాక్షి గొంతుక /తొర్రూరు జూన్ 5.తొర్రూరు మండలం లోని గ్రామాల ప్రజలు ఎవరైనా భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. గురువారం రెవెన్యూ సదస్సులలో భాగంగా అమ్మాపురం కర్కాల గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గడీల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో రెండు టీములుగా ఏర్పాటయ్యి డిప్యూటీ తహసిల్దార్ కర్కాల గ్రామంలో తహసిల్దార్ టీం అమ్మపురం గ్రామంలో రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి భూ సమస్యలు ఉన్నవారి వినతులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి నుండి పేరుకుపోయిన భూ సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం చేపట్టిందని... భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. రెవెన్యూ సదస్సు నిర్వహించిన రోజు భూ సమస్యలు ఉండి అందుబాటులో లేనివారు గ్రామపంచాయతీలో కానీ తహసిల్దార్ కార్యాలయంలో కానీ మీ వినతులను అందజేయవచ్చని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సులలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, ఆర్ఐ నజీముద్దీన్, రెవెన్యూ కార్యాలయ సబార్డినేట్ దూగుంట్ల శ్రీనివాసరావు, నర్మద, వనిత, జ్యోతి, సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ,మహిళలకు బట్టల పంపిణీ...



మన సాక్షి గొంతుక /తొర్రూరు జూన్ 5.తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని సి ఎన్ కె ట్రేడింగ్ ఇన్ఫ్రా డెవలపర్ వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. తొర్రూర్ పట్టణం అంబేద్కర్ నగర్ లో పేద మహిళలకు చీరలను పంపిణీ చేసినారు. అదేవిధంగా తొర్రూర్ గోశాల లోనీ గోవుల కోసం ట్రాక్టర్ దానా, వందేమాతరం ఫౌండేషన్ విద్యార్థులకు భోజన సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నా యొక్క జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతృప్తినిచ్చిందని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరూ నవీన్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని అభినందించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు ఇమ్మడి రాంబాబు, మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 40 సంవత్సరాలుగా పార్టీకి సేవలు చేసిన ఫలితం శూన్యం



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ బాలనగర్ డివిజన్ అధ్యక్షులుగా కొనసాగుతూ భారతీయ జనతా పార్టీకి గత 40 సంవత్సరాలుగా ఎనలేని సేవలు చేస్తూ పార్టీ ఎటువంటి పిలుపునిచ్చిన అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ ముందుకు సాగుతున్న కుడేకల ఆదినారాయణ పార్టీ ఎటువంటి పదవులు ఇవ్వకపోయినా పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకుని ముందు సాగుతున్న ఆదినారాయణ వచ్చే ఎన్నికల్లో బాలానగర్ కార్పొరేటర్ టికెట్ తనకు కేటాయించాలని తన సేవలు బిజెపి అధిష్టానం గమనించాలని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన సేవలు గమనించాలని ఆయన మీడియా ముందు వాపోయారు.